క్లుప్తంగా

లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

తహసీల్దారు శ్రీనివాసయాదవ్



అచ్చంపేట: పులిచింతల ప్రాజెక్టుకు లోతట్టు ప్రాంత రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దారు జి.శ్రీనివాసయాదవ్ సూచించారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రాజెక్టు సామర్థ్యం 45.77 టీఎంసీలు కాగా, ప్రస్తుతం ప్రాజెక్టులో 44.20 టీఎంసీల వరకు చేరిందన్నారు. ఎగువ నుంచి ఇంకా ఎక్కువ క్యూసెక్కుల నీటిని వదిలినట్లయితే పులిచింతల గేట్లను తెరచి, దిగువకు నీటిని వదిలే అవకాశముందన్నారు. ప్రాజెక్టుకు దిగువన గల కృష్ణానదీ తీర ప్రాంత రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. నదిలో మాదిపాడు, తాడువాయి, చింతపల్లి, పుట్లగూడెం గ్రామాల వద్ద పడవలను, మాదిపాడు వద్ద బల్లకట్టును నిలిపి వేయాలన్నారు. చేపలు పట్టేవారు నదిలోకి వెళ్లొద్దని సూచించారు.

లస్కర్లు, వర్క్ ఇన్‌స్పెక్టర్లకు ఉత్తమ సేవా అవార్డులు



సత్తెనపల్లి: స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పట్టణంలోని ఎన్ఎస్‌జెసీవోఎం డివిజన్ కార్యాలయ ఆవరణలో గురువారం లస్కర్లు, వర్క్ ఇన్‌స్పెక్టర్లకు ఉత్తమ సేవా అవార్డులు సత్తెనపల్లి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం.మురళీధర్ అందించారు. ముందుగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. మహాత్మాగాంధీ, అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఏపీ వర్క్ చార్జర్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తరపున ఇలాంటి కార్యక్రమాన్ని మొదలుపెట్టిన మురళీధర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో కూడా కొనసాగించాలని ఏపీ వర్క్ చార్జర్ ఎంప్లాయిస్ అసోసియేషన్ బాధ్యులు కోరారు. ఉత్తమ సేవా అవార్డులు పొందిన నలుగురు లస్కర్లు, నలుగురు వర్క్ ఇన్‌స్పెక్టర్లను యూనియన్ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఏపీ వర్క్ చార్జర్ ఎంప్లాయిస్ అసోసియేషన్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ ఎం.మరియదాసు, స్టేట్ కోశాధికారి జె.నాగేశ్వరరావు, నకరికల్ సబ్ డివిజన్ అధ్యక్షుడు సీహెచ్ శ్రీనివాసరావు, సన్మాన గ్రహీతలు సాల్మన్‌రాజు, ప్రకాష్‌బాబు, సుధాకర్‌రావు, అక్కమ్మ, ఆంజనేయులు, మేరీ, రామారావు, కిరణ్‌బాబు ఉన్నారు.

నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటా

ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్



పెదకూరపాడు: 78వ స్వాతంత్ర వేడుకలు పెదకూరపాడు మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో, తహసీల్దార్, జెడ్పీ పాఠశాలలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జెడ్పీ పాఠశాల అభివృద్ధికి తన సొంత నిధులు రూ.లక్ష అందించారు. అనంతరం దాత మురళి ముకుంద్ అందించిన రూ.2.50 లక్షల విలువ చేసే ఆట పరికరాలు హెచ్‌ఎం రమణకు అందించారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు దాత సహకారంతో నగదు ప్రోత్సాహం అందించారు. ఈ సందర్భంగా భాష్యం ప్రవీణ్ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి వారి సంక్షేమం, అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఆయన వెంట ఎంపీపీ బెల్లంకొండ మీరయ్య, మండల టీడీపీ నాయకులు అర్తిమళ్ల రమేష్, జీడీసీసీ బ్యాంక్ మాజీ డైరెక్టర్ వరప్రసాద్, వైస్ ఎంపీపీ షేక్ బాషా, భాష్యం ఆంజనేయులు, షేక్ ముంతాజ్, రామగోపాలరావు, పాటిబండ్ల బాలయ్య, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, అధికారులు ఉన్నారు.

నేటి నుంచి వీర్ల అంకాలమ్మ బోనాల ఉత్సవాలు

కారెంపూడి: పల్నాటి రణక్షేత్రం కారెంపూడిలో కొలువై ఉన్న పల్నాటి వీర్ల అంకాలమ్మ తల్లి శుక్రవారం సాయంత్రం గ్రామోత్సవానికి బయలు దేరనుంది. ఏడాదిలో శ్రావణమాసం శుక్రవారం అమ్మవారిని బయటకు తీస్తారు. ఉదయం ప్రత్యేక పూజల అనంతరం మధ్యాహ్నం భక్తులు కుంకుమ బండ్లతో తరలివచ్చి అమ్మవారికి బోనాలు చెల్లిస్తారు. అలాగే పోలేరమ్మ తల్లి, పాతపాటేశ్వరమ్మ, పోతురాజు, బొడ్రాయిలకు కూడా పూజలు చేస్తారు. సాయంత్రం అంకాలమ్మ అమ్మవారికి గ్రామోత్సవం నిర్వహిస్తారు. అమ్మవారి ఆలయ ధ్వజస్తంభానికి గ్రానైట్ వేసి, చుట్టూ స్టీల్ రైలింగ్‌ను వెలుగూరి శ్రీనివాసరావు ఏర్పాటు చేయించారు. అలాగే బొడ్రాయిని కూడా చలువాది మాధవరావు సుందరీకరించారు. శ్రావణమాసం మొత్తం అమ్మవారికి ప్రతి శుక్రవారం, ఆదివారం గ్రామస్తులందరూ ఉమ్మడిగా బోనాలు సమర్పించడం ఎన్నో ఏళ్లుగా ఆనవాయితీగా వస్తోంది. గ్రామ పెదకాపు బొమ్మిన శ్రీనివాసరావు సహకారంతో అమ్మవారి బోనాల ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి చేశామని అర్చకులు సంజీవ్‌కుమార్ తెలిపారు.

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం

- వాడవాడలా రెపరెపలాడిన మువ్వన్నెల జెండా
- ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో ఘనంగా వేడుకలు



రాజుపాలెం మండల పరిషత్ కార్యాలయంలో...



సత్తెనపల్లి కోర్టు వద్ద...



సత్తెనపల్లిలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద...



సీనియర్ సిటిజన్‌లను సత్కరిస్తున్న ఆర్డీవో మురళీకృష్ణ



స్థానిక తహసీల్దారు కార్యాలయంలో...



పెదకూరపాడు పోలీసుస్టేషన్‌లో...

సత్తెనపల్లి: పట్టణంలోని సబ్‌కోర్టు, పీడీఎం కోర్టుల్లో 78వ స్వాతంత్ర దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. సబ్‌కోర్టులో సీనియర్ సివిల్ జడ్జి సీహెచ్ నాగ వెంకట శ్రీనివాసరావు, పీడీఎం కోర్టులో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి తౌషిద్ హుస్సేన్‌లు జాతీయ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం చేశారు. మహాత్మాగాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి ప్రియదర్శిని, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అనిల్ కుమార్, ఉపాధ్యక్షుడు రవి, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తదితరులు ఉన్నారు.

✦ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో సత్తెనపల్లి ఆర్డీవో వి.మురళీకృష్ణ జాతీయ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం చేశారు. మహాత్మాగాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. 10 మంది సీనియర్ సిటిజన్‌లను సత్కరించారు. కార్యక్రమంలో ఉద్యోగులు ఉన్నారు.

✦ పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ షేక్ ఎలవర్తిపాటి జైబూన్ బీ జాతీయ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం చేశారు. మహాత్మాగాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సంకటి నాగేశ్వరమ్మ శ్యాంసన్, ఎంపీడీవో సత్యనారాయణ, ఈవోపీఆర్డీ దయాసాగర్, ఏవో బసవ కుమారి తదితరులు ఉన్నారు.

✦ పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ కె.శ్రీనివాసచక్రవర్తి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. మహాత్మాగాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ రాజేంద్రప్రసాద్, సీఎస్‌డీటీ అరుణ, ఆర్ఐ ఆదినారాయణ, ఉద్యోగులు, సిబ్బంది ఉన్నారు.

✦ పట్టణం, మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, ఏరియా వైద్యశాల, యూపీహెచ్‌సీలు, పణిదం పీహెచ్‌సీ, గ్రామ/వార్డు సచివాలయాల్లో, వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆయా శాఖల అధికారులు హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, వైద్యులు జాతీయ పతాకాలను ఎగురవేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రాజుపాలెంలో...

రాజుపాలెం: ఎందరో మహానుభావులు చేసిన త్యాగ ఫలంతోనే మనం స్వేచ్ఛగా జీవించగలుగుతున్నామని ఎంపీపీ రాజేశ్వరిచంద్రమౌళి అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంపీపీ జెండా ఆవిష్కరించారు. తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు దుర్గేష్‌రావు, పోలీస్ స్టేషన్‌లో కె.వేణుగోపాల్, రాజుపాలెం, ఇనిమెట్ల, గణపవరం, అనుపాలెం, కోటనెమలిపురి, పెదనెమలిపురి జెడ్పీ పాఠశాలల్లో విద్యా కమిటీ చైర్మన్‌లు జెండాను ఎగురవేశారు. పీహెచ్‌సీలో డాక్టర్ వెంకట కృష్ణకుమార్, నవోదయ ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో ప్రిన్సిపాల్ రామారావు జెండాను ఎగురవేశారు. అన్ని గ్రామ సచివాలయాల్లో సిబ్బంది జెండాలను ఎగురవేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో రామకృష్ణప్రసాద్, ఎంఈవో-1 మల్లిఖార్జునశర్మ, ఎంఈవో-2 నరసింహారావు, రాజుపాలెం సర్పంచ్ అశోక్, ఎంపీటీసీ సాంబశివరావు పాల్గొన్నారు.

అమరావతిలో...

అమరావతి: మండలంలోని అన్ని గ్రామాలలో పాఠశాలల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు గురువారం స్వాతంత్ర్య వేడుకలలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ హనుమంతరావు జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఉమాదేవి, ఈవోపీఆర్డీ శ్రీనివాస్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నాగమల్లేశ్వరరావు, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో అహ్మద్, పోలీస్ సర్కిల్ కార్యాలయంలో సీఐ శ్రీనివాసరావు, విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈవో శివబాబు జాతీయ జెండాను ఎగురవేశారు. అలాగే అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో గ్రామ సర్పంచులు మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. మండలంలోని అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో హెచ్‌ఎంలు, తల్లిదండ్రుల కమిటీ అధ్యక్షులు జెండాను ఆవిష్కరించారు. స్థానిక సీపీఎం కార్యాలయంలో మండల కార్యదర్శి బి.సూరిబాబు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకుడు మొహిద్దీన్‌వలి, వివిధ ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

క్రోసూరులో...

క్రోసూరు: 78వ స్వాతంత్ర్య వేడుకలను మండలంలోని అన్ని ప్రభుత్వ, పంచాయతీ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రవేటు పాఠశాలల్లో గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయా కార్యాలయ అధికారులు, సిబ్బంది జాతీయ జెండా ఎగురవేసి వందన సమర్పణ చేశారు. తహసీల్దార్ కె.శ్రీనివాసరావు, ఎంపీడీవో ఎంపీడీవో మహేష్‌బాబు వారి కార్యాలయాల్లో, పంచాయతీ కార్యాలయాల్లో సర్పంచ్‌లు, పోలీసు స్టేషన్ ఆవరణలో జాతీయ జెండా ఎగురవేసి వందన సమర్పణ చేశారు. క్రోసూరులోని కేజీబీవీ, మోడల్‌స్కూల్‌లో జెండాను ఎగురవేశారు. ప్రవేటు పాఠశాలల విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలు, తిరంగా పట్టుకుని జాతీయగీతంతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జాతీయ నాయకుల విగ్రహాల సెంటర్‌లోని మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు నివాళులర్పించారు. క్రోసూరులోని జగనన్న కాలనీలో ముస్లింలు తదితరులు కలిసి 78వ స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాలనీలో జాతీయ జెండా ఎగురవేశారు.

నకరికల్లులో...

నకరికల్లు: స్వాతంత్ర్య వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు కె.పుల్లారావు, ఎంపీడీవో కార్యాలయంలో సూపరింటెండెంట్ ఆర్ కృష్ణానాయక్, ఎంఈవో కార్యాలయంలో ఎంఈవో ప్రసాద్, వివిధ శాఖల కార్యాలయాల్లో సర్పంచ్‌లు, స్థానిక పోలీసు స్టేషన్‌లో ఎస్ఐ సీహెచ్ సురేష్, పాఠశాలల్లో హెచ్‌ఎంలు జాతీయ జెండాను ఎగురవేశారు. మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు. విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు.

పెదకూరపాడులో...

పెదకూరపాడు: స్వాతంత్ర్య వేడుకలు అన్ని గ్రామ పంచాయతీల్లో గురువారం ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. 75త్యాళ్ళూరులో నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో విజేతలకు మాగులూరి ఫౌండేషన్ సభ్యులు కృష్ణారావు విద్యార్థులకు బహుమతులు అందించారు. పోలీసుస్టేషన్‌లో ఎస్ఐ నాయక్, పెదకూరపాడు మేజర్ పంచాయతీలో సర్పంచ్ గుడిపూడి రాజులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

బెల్లంకొండలో...

బెల్లంకొండ: స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను అర్పించిన మహనీయులను స్మరించుకోవడం యువత కర్తవ్యంగా భావించాలని బెల్లంకొండ తహసీల్దార్ అఫ్రష్నీసా బేగం తెలిపారు. గురువారం మండలంలోని అన్ని గ్రామాల్లో 78వ స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. మండల పరిషత్ కార్యాలయంలో వైస్ ఎంపీపీ బూదాటి మరియమ్మ, మండల రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ అఫ్రష్నీసా బేగం, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ రాజేష్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. వారు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల అడుగుజాడల్లో నడవాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం అమరవీరుల చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీడీవో వెంకటరెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ నిర్మల, ఏవో కృష్ణయ్య, ఎంఈవో బాలసుందరరావు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పలు శాఖల అధికారులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

అచ్చంపేటలో...

అచ్చంపేట: మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు, వ్యాపారసంస్థలు, వివిధ శాఖల కార్యాలయాల్లో స్వాతంత్ర్య వేడుకలు గురువారం వైభవంగా జరిగాయి. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గంగసాని బాబు, మండల రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దారు జి.శ్రీనివాసయాదవ్ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో వేడుకలు ఘనంగా జరిగాయి. స్వాతంత్ర్య సమరయోధుల జీవిత చరిత్రలను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నగదు పురస్కారాలు అందజేశారు. పూర్వవిద్యార్థుల సంఘ అధ్యక్షులు ఉప్పల శ్రీనివాసమూర్తి, కార్యదర్శి పసుపులేటి పాపిరెడ్డి, సూరే సంపత్‌లు విద్యార్థులకు మెడల్స్ అందజేశారు. మ్యాథమెటిక్స్‌లో నూటికి నూరు మార్కులు సాధించిన ఐదుగురు విద్యార్థులకు ప్రత్యేక బహుమతులను అందజేశారు. మధ్యాహ్న భోజన పథకం నిర్వహణకు అవసరమైన ప్లేట్స్‌ను హెచ్‌ఎం చిగురుపాటి కళ్యాణికి అందజేశారు. తాడువాయి తండాలో హెచ్‌ఎం వెంకటేశ్వరరావు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. చింతపల్లి ఎస్సీ కాలనీలో ఎస్ఎంసీ ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

ముప్పాళ్ళలో...

ముప్పాళ్ళ: మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, గ్రామ పంచాయతీల్లో, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో 78వ స్వాతంత్ర్య వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ భవానిశంకర్, వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద ఏవో అరుణలు జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం చేశారు. ముప్పాళ్ళ జెడ్పీ పాఠశాల నుంచి జాతీయ జెండాతో తహసీల్దార్, రెవెన్యూ సిబ్బంది, ఇతర శాఖల అధికారులు ర్యాలీ నిర్వహించారు. మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద ఉన్న జాతీయ నాయకుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాదల జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ట్యాబ్‌లు బహుకరించారు. కార్యక్రమంలో ఎంఈవోలు ఎ.శ్రీనివాసరావు, సీతారామిరెడ్డి, సంజన స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు శ్రీధర్, రామచంద్రశేఖర్, వీరయ్య, కాళీచరణ్, సుబ్బారావు, సత్యనారాయణ, శ్రీనివాసరావు, ఇన్‌ఛార్జ్ హెచ్‌ఎం పూర్ణచంద్రరావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. దమ్మాలపాడు జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందించారు. నార్నెపాడులోని జీఎంఆర్ పబ్లిక్ స్కూల్‌లో డైరెక్టర్ జి.శివకుమార్‌రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. అన్ని గ్రామ పంచాయతీల వద్ద ఆయా గ్రామాల సర్పంచ్‌లు జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం చేశారు. సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



క్రోసూరు జగనన్న కాలనీలో...



క్రోసూరు కేజీబీవీలో...



బెల్లంకొండలోని జాతీయ పతాకావిష్కరణలో అధికారులు, నాయకులు



తాడువాయితండాలోని ఎంపీపీ స్కూలులో...

సత్తెనపల్లి వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో...



జాతీయ పతాకానికి గౌరవ వందనం చేస్తున్న చల్లంచర్ల, నాయకులు

సత్తెనపల్లి: పట్టణంలోని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ కార్యాలయం వద్ద గురువారం 78వ స్వాతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. దేశ స్వాతంత్రం కోసం మహాత్ముల త్యాగాలను ఎప్పటికీ మరువరాదని చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు చల్లంచర్ల సాంబశివరావు అన్నారు. ముందుగా జాతీయ జెండా ఎగురవేసి గౌరవ వందనం చేశారు. మహాత్మాగాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ నాయకుడు పక్కాల సూరిబాబు, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు అచ్యుత శివప్రసాద్, నాయకులు సిరిగిరి సీతామహాలక్ష్మి, సిరిగిరి వెంకట్రావు, బండి మల్లికార్జునరెడ్డి, లోకా మాధవ, కాటుమాల డేవిడ్, పెద్దింటి వెంకటేశ్వర్లు, ఉడుముల వెంగళరెడ్డి, సందెపు గాంధీ, యాసారపు విజయ్‌కుమార్, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



అమరావతి మండల పరిషత్ కార్యాలయంలో...



క్రోసూరు తహసీల్దార్ కార్యాలయంలో...



ముప్పాళ్ళ తహసీల్దార్ కార్యాలయంలో...



ముప్పాళ్ళలో జాతీయ జెండాతో ర్యాలీలో తహసీల్దార్, అధికారులు

మహనీయుల స్ఫూర్తితో ముందుకు సాగుదాం

సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ



సత్తెనపల్లి మున్సిపల్ కార్యాలయం వద్ద జాతీయ పతాకానికి గౌరవ వందనం చేస్తున్న ఎమ్మెల్యే కన్నా

సత్తెనపల్లి: మహనీయుల స్ఫూర్తితో ముందుకు సాగుదామని సత్తెనపల్లి శాసనసభ్యుడు కన్నా లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. 78వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం, వడ్డవల్లి పోలేరమ్మ గుడి వద్ద నిర్వహించిన వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా హాజరయి మాట్లాడారు. ఎందరో మహనీయుల పోరాటం, త్యాగాల కారణంగానే మనమంతా స్వేచ్ఛ వాయువులను పీలుస్తున్నామన్నారు. ముందుగా జాతీయ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం చేశారు. మహాత్మాగాంధీ చిత్రపటానికి, విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ చల్లంచర్ల లక్ష్మీతులసి, మున్సిపల్ వైస్ చైర్మన్ రమావత్ కోటేశ్వరరావు నాయక్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తురకా మేరీగ్రేస్, మున్సిపల్ కమిషనర్ కొలిమి షమ్మి, వివిధ వార్డుల కౌన్సిలర్లు, నాయకులు, అధికారులు తదితరులు ఉన్నారు.

మాచర్ల రూరల్ ఎస్ఐగా నారాయణ

మాచర్ల రూరల్: మాచర్ల రూరల్ ఎస్ఐగా మేర్లపాక నారాయణ ఉద్యోగ బాధ్యతలను గురువారం స్వీకరించారు. ఆయన గతంలో రాజుపాలెం, క్రోసూరు మండలాల్లో ఎస్ఐగా పనిచేసి సార్వత్రిక ఎన్నికలలో బాపట్ల జిల్లాకు బదిలీపై వెళ్లి ఎన్నికల అనంతరం మాచర్లకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని గ్రామాల్లో ప్రశాంత వాతావరణం ఏర్పడేందుకు ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థను బలోపేతం చేస్తామన్నారు. వర్గాలు, గ్రూపులు లేకుండా పోలీసులతో ప్రజలు సోదరభావంతో మెలిగేలా పనిచేస్తామన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రత్యేక చొరవ చూపుతామన్నారు. ఇప్పటి వరకు ఇక్కడ పనిచేసిన ఎస్ఐ టి.రాజశేఖర్ వీఆర్‌కు వెళ్లారు.

జ్వరాలు, అతిసారపై ఇంటింటి సర్వే

- హసనాబాద్‌లో కొనసాగుతున్న వైద్య శిబిరం
- మరో 9 మందికి అతిసార



ఇంటింటి సర్వేలో డాక్టర్ సాద్, వైద్య సిబ్బంది

హసనాబాద్(క్రోసూరు): బోరు నీళ్లు తాగి మరో తొమ్మిది మంది అతిసారకు గురయ్యారు. గురువారం హసనాబాద్‌లో అతిసార బాధితులను గుర్తించేందుకు వైద్యులు, సిబ్బంది ఇంటింటి సర్వే చేపట్టారు. అతిసారతో బాధపడుతున్న తొమ్మిది మందిని సత్తెనపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు డాక్టర్ సాద్ తెలిపారు. బుధ, గురువారాల్లో అతిసారకు గురైన వారు మొత్తం 19 మంది ఉన్నారని వారి ఆరోగ్య పరిస్థితి స్థిరంగా ఉందని, ఎటువంటి ప్రమాదం లేదని వైద్యులు తెలియజేశారు. వైద్య శిబిరం మరి కొన్ని రోజులు కొనసాగిస్తామని, రాత్రి పూట కూడా ఎంఎల్‌హెచ్‌పీలతో వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు వైద్యులు తెలిపారు. ఇది ఇలా ఉండగా గ్రామంలో అతిసారకు కారణమైన బోరు పంపును వైద్య అధికారులు పంచాయతీ అధికారుల సహాయంతో మూసివేశారు. ఆ బోరు పంపు నీళ్లు వాడవద్దని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ శివుడు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

ప్రజల జీవన ప్రమాణాలను పెంచే రాజకీయ వ్యవస్థ కావాలి

సీపీఎం రాష్ట్ర కమిటీ మాజీ సభ్యుడు గద్దె చలమయ్య



మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర కమిటీ మాజీ సభ్యుడు గద్దె చలమయ్య

సత్తెనపల్లి: మన దేశ యువశక్తిని ఉపయోగించి ప్రజల జీవన ప్రమాణాలను పెంచుతూ జాతీయ సమైక్యతను కాపాడే రాజకీయ వ్యవస్థ కావాలని సీపీఎం రాష్ట్ర కమిటీ మాజీ సభ్యుడు గద్దె చలమయ్య అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక పుతుంబాక భవన్ వద్ద గురువారం ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో మహాత్మాగాంధీతో పాటు కమ్యూనిస్టులు, గద్దర్ వీరులు, జాతీయ విప్లవకారులు పోరాడి స్వాతంత్ర్యం తీసుకువచ్చారన్నారు. ఆ తర్వాత దేశం పాకిస్తాన్, బంగ్లాదేశ్, ఇండియాగా విడిపోయిందన్నారు. అయినప్పటికీ ప్రపంచ వ్యాప్తంలోనే అత్యధికంగా యువశక్తి మనదేశంలో ఉందని అన్నారు. ప్రజల జీవన ప్రమాణాలను పెంపొందించి దేశాన్ని ముందుకు తీసుకువెళ్లాల్సిన బాధ్యత పాలక వర్గాలపై ఉందన్నారు. కానీ నేటి పాలకులు దానికి బదులుగా యువశక్తిని నిర్వీర్యం చేసి, కులాలు, మతాల మధ్య చిచ్చులు పెడుతున్నారన్నారు. పొరుగు దేశాలతో వైరాలు పెంచుకొని యుద్ధ వాతావరణం సృష్టించి దేశభక్తిని, భావోద్వేగాలను రెచ్చగొట్టి అధికారాన్ని నిలబెట్టుకోవాలని చూస్తున్నారని విమర్శించారు. యువశక్తిని, మానవ వనరులను ఉపయోగించి దేశ ప్రజల జీవన ప్రమాణాలను పెంపొందించే రాజకీయ వ్యవస్థ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు అనుముల వీర బ్రహ్మం, అవ్వారు ప్రసాదరావు, జడ రాజకుమార్, గద్దం సుస్సులోన్, కట్ట శివ దుర్గారావు, జి.ఏసు రత్నం, పి.ప్రభాకర్, ఎం.హరి రాజు, కోరంపల్లి జగన్ తదితరులు పాల్గొన్నారు.